ప్రభుత్వ పథకాల అమలులో

పార్టీలకతీతంగా పనిచేద్దాం

- పండుగ సాయన్న విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

షాపూర్‌లో పండుగ సాయన్న విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

ఖిల్లా ఘణపురం, అక్టోబర్ 16 : ప్రభుత్వ పథకాల అమలులో షాపూర్ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్ది ప్రభుత్వ పథకాల అమలులో పార్టీలక తీతంగా పనిచేద్దామని ఎమ్మెల్యే మెఘా రెడ్డిపేర్కొన్నారు. బుధవారం షాపూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పండుగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విగ్ర హాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముదిరాజ్ సంఘంతో పాటు గ్రామ ప్రజలు ఎంతో ఐక్యతగా ఏర్పడి గ్రామంలో పండుగ సాయన్న లాంటి సాహస మీుని విగ్ర హాన్ని ఏర్పాటు చేయడం హర్షం చుగ్గ విషయమన్నారు. అనంతరం ఎమ్మె త్యేను గ్రామస్తులు, నాయకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, ముదిరాజ్ సంఘం నేతలు, కార్యకర్తలు, ప్రజాప్రతిని ధులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

పాడె మోస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ఇన్‌సెట్లో రామచంద్రారెడ్డి (ఫైల్)

మల్దకల్, అక్టోబర్ 16 : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన గద్వాల మండలం అనంత పుం గ్రామ శివారులోని దయ్యాల వాగు వద్ద బుధవారం తెల్లవారుజా మున చోటు చేసుకున్నది. బాధితుల కథనం ప్రకారం మల్దకల్ మండలంలోని కుర్తి రావుల చెర్వు గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్య క్షుడు, మాజీ జెడ్పీటీసీ పటేల్ అరుణ ప్రభాకర్ రెడ్డి కుమారుడు రామచం ద్రా రెడ్డి (28) తన సొంత కారులో ఉదయం 4గంటల సమయంలో ఎర్రవల్లి నుంచి జిల్లా కేంద్రానికి వస్తున్న క్రమంలో దయ్యాల వాగు వద్ద కారు అదుపుతప్పి కల్వర్టును ఢీకొట్టగా డ్రైవింగ్ చేస్తున్న రామచంద్రారెడ్డికి గాయాలయ్యాయి. అటు వైపు వెళ్తున్న వారు వెంటనే గద్వాల ప్రభుత్వ దవా ఖానకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా ధ్వంస మైనట్లు తెలిపారు. మృతదే హానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం గ్రామానికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్‌రెడ్డి, ఆయన సతీమణి జ్యోతి దవా ఖానకు వెళ్లి నివా ళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే అలంపూర్ ఎమ్మెల్యే విజ యుడు, మాజీ ఎమ్మెల్యే సంప తకుమార్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతు నాయుడితో పాటు జిల్లాలోని వివిధ మండలాల నుంచి వివిధ పార్టీలకు చెందిన నాయకులు గ్రామానికి చేరు కొని మృతదే హానికి నివా ళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే అంత్య క్రియల్లో పాల్గొని పాడె మోశారు. ప్రభాకర్‌రెడ్డికి ఉన్న ఒక కుమారుడు మృతి చెందడంతో కుటుంబం కన్నీటి పర్యంతమయ్యారు.

'విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారు'

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కురువ పల్లయ్య

వడ్డేపల్లి, అక్టోబర్ 16 : కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవి తాలతో ఆడుకుంటున్నదని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య ఆరో పించారు. బుధవారం శాంతినగర్‌లో బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు భరత్‌బాబుతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం గురుకుల పాఠశాలల యజమానులకు అద్దె , కళాశాలలకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో ప్రైవేట్ డిగ్రీ కళాశాలలన్నీ మూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రెండురోజులుగా కళాశాలలు తాళాలు తీయకపోవడం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయడంతోపాటు గురుకులాల అద్దెబిల్లులు కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పాలమూరు యూనివర్సిటీ కన్వీనర్ భరత్‌బాబు, సోమశేఖర్, నాయుడు, మాధవ్, రాజ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం కోసం విద్యార్థి వేడుకోలు

ఉండవెల్లి, అక్టోబర్ 16 : మండల కేంద్రానికి చెందిన శ్రీరాములు రామదేవి దంపతుల రెండో కుమారుడు పరమేశ్ వరప్రసాద్ చేవెళ్లలోని పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించాడు. అయితే తల్లిదండ్రులు ఇద్దరు రోజువారి కూలీలు కావడంతో ఎంబీబీఎస్ చదివించేందుకు ఆర్థిక సమస్యలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

దాతలు సహకరించి ఆర్థికసాయం చేస్తే ఎంబీబీఎస్ పూర్తి చేసి పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించి వారి రుణం తీర్చుకుంటానని సదరు విద్యార్థి పరమేశ్ వరప్రసాద్ వేడుకుంటున్నారు. సాయం చేసేందుకు దాతలు 901444 2008, 6302906336 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

అన్ని విద్యాసంస్థల్లో ఖాళీలను భర్తీ చేయాలి

- కలెక్టరేట్‌లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలి
- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, అక్టోబర్ 16: జిల్లాలోని గురుకుల, రెసి డెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, కేజీబీవీ, బెస్ట్ అవెలబుల్ స్కూల్ వంటి విద్యాలయాల్లో 6వ తరగతి నుంచి డిగ్రీ వరకు ఖాళీగా ఉన్న విద్యార్థుల సీట్లను స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ ద్వారా భర్తీచేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదే శించారు. బుధవారం కలెక్ట ఢేట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖలకు సంబంధించిన ఉన్న తాధికారులు, డీసీవోలు, ఆర్‌సీవోలు ప్రిన్సిపాళ్లు, వైద్య శాఖ అధికారులు, ఆర్‌బీఎస్‌కే అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా కేటగిరీలకు సంబంధించిన పాఠశాలలు, కళాశాలు, వసతి గృహాలకు కేటా యించిన విద్యార్థుల మొత్తం సీట్లు , ప్రస్తుతం ఉన్న ఖాళీలపై నివేదిక తీసుకున్నారు. అన్ని విద్యాసంస్థలు, వసతిగృహాల్లో విద్యార్థుల ఖాళీలను స్పాట్ అడ్మిషన్‌ల ద్వారా వెంటనే భర్తీ చేయాలని సూచించారు. ఇందుకోసం కలెక్ట ఢేట్‌లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, సీటు కావాల్సిన విద్యార్థులు నేరుగా హెల్ప్ డెస్క్‌ను సంప్రదిస్తే సంబంధిత పాఠశాలకు పంపించి స్పాట్ అడ్మిషన్ ఇప్పిస్తారన్నారు. ఖాళీ సీట్లు అన్ని భర్తీ అయ్యే వరకు హెల్ప్ డెస్క్ నిర్వహించి స్పాట్ అడ్మిషన్లు కొనసాగించాలని ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. సందేహాలు, సీట్లు ఖాళీల వివరాల కోసం జీసీడీవో శుభలక్ష్మి 9492765736 లేదా ఏఎంవో మహానంది 99660 70911 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. విద్యార్థులకు రక్తహీనత రాకుండా చూసుకోవాలని, ఆర్‌బీఎస్‌కే ద్వారా మార్చినెలలో సేకరించిన విద్యార్థుల హిమోగ్లోబిన్ నివేదికను, సెప్టెంబర్‌లో సేకరించిన హిమోగ్లోబిన్ నివేదికలను ఒక్కో విద్యార్థి వివరాలు తెలిసేవిధంగా నివేదిక ఇవ్వాలని ప్రోగ్రాం ఆఫీసర్‌ను ఆదేశించారు. వర్కర్లకు వైడల్ రక్త పరీక్షలు తరుచుగా చేస్తూ ఉండాలని వైద్య అధికారులను ఆదేశించారు. ప్రతి మంగళ, శుక్రవారాల్లో డ్రైడే పకడ్బం దీగా నిర్వహించాలని, విద్యార్థులు వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. 17 ఏండ్లు దాటిన విద్యార్థుల ఓటరు నమోదుకు విద్యా సంస్థల్లో ఫారం 6 తీసుకొని పంపించాలని ఆదేశించారు. 17 ఏండ్ల వయసు దాటిన విద్యార్థి ఏ జిల్లావాసి అయినప్పటికీ వారు చదువుతున్న విద్యాలయంలో ఫారం 6 తీసుకోవాలని సూచించారు. అనంతరం వైద్యశాఖ ఆధ్వర్యంలో అనిమియా నియంత్రణ వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. సమా వేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా వైద్యాధికారి జయ చంద్ర మోహన్, అధికారులు, పాల్గొన్నారు.

లబ్ధిపొందని వారు ప్రజాపాలన కేంద్రంలో సంప్రదించాలి

మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాల కోసం ప్రజాపాలన ద్వారా దరఖాస్తు చేసు కొని లబ్ధి పొందని లబ్ధిదారులు ప్రజాపాలన కేంద్రంలో సంప్రదించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో పౌర సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పేదలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహలక్ష్మి పథకం రూ.500కే గ్యాస్ సిలిండర్, ప్రతి నెలా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ లబ్ధిపొందని వారు తమ సమీప ప్రజాపాలన కేంద్రంలో తగు ఆధారాలతో సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. గ్యాస్ సబ్సిడీ కో సం గ్యాస్ బుక్, గృహ జ్యోతి కోసం విద్యుత్ బిల్లు తీసుకెళ్లి ప్రజాపాలన కేంద్రంలో సంప్రదించాలని సూచించారు. అన్ని మండల అభివృద్ధి కార్యాలయం, అన్ని మున్సిపల్ కార్యాలయాల్లో, కలెక్టరేట్‌లో సైతం ఒక ప్రజాపాలన కేంద్రం పనిచేస్తుందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ మహాలక్ష్మి , గృహ జ్యోతి పథకాన్ని వర్తింపజేయాలని అధికారులకు సూచించారు. సమా ఢేంలో అదనపు కలెక్టర్ నగేశ్, సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, డీఎం ఇర్ఫాన్, డీటీలు పాల్గొన్నారు.

నవజాత శిశు మరణాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

జిల్లాలో నవజాత శిశు మరణాల నియంత్రణకు వైద్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో వైద్య శాఖ అధికారులతో నవజాత శిశు మరణాలపై సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంసీహెచ్‌లో నవజాత శిశు మరణాలు చోటుచేసుకోకుండా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. దవాఖానల్లో ఎన్ఐసీ యూలను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో అబార్షన్లకు పాల్పడే దవా ఖానలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ దవాఖానలో కంటి చికిత్సల కోసం ఆప్తాల్మాలజీ విభాగానికి సంబంధించిన ఆపరేషన్ థియేటర్ పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేయాలని టీఎస్ఎంఐడీసీ ఇంజి నీరింగ్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా క్రిటికల్ కేర్ యూనిట్ విభాగానికి సంబంధించిన పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఎన్‌కాస్ (నేషనల్ క్వాలిటీ అస్యురెన్స్ సర్వే ఇ) సర్టి ఫికేషన్ పొందడానికి పీహె చ్‌సీలు అర్హత సాధించే విధంగా సదుపాయాలను మెరు గుపర్చాలని సూచించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో జయచంద్రమో హన్, డిప్యూటీ డీఎం హెచ్‌వో సాయినా ఢిల్లి, ప్రోగ్రాం ఆఫీసర్ పరమల, చైతన్యగౌడ్, టీఎస్ఎంఐడీసీ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఎల్ఆర్ఎస్ పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

- కలెక్టర్ సంతోష్

గద్వాల,అక్టోబర్16: మున్సిపల్ పరిధిలో పెండిం గ్‌లో ఉన్న లేఅ వుట్ రెగ్యుల ఢైషన్ స్కీం దర ఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో మున్సిపల్,రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులతో ఎల్ఆర్ఎస్ దర ఖాస్తుల పరిష్కారంపై సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మున్సిపాలిటీ పరిధిలో రోజుకు కనీసం 15 దరఖాస్తులు పరిశీలించి పరిష్కరించాలన్నారు. క్రమబద్ధీకరణ దరఖాస్తుల పరి శీలన సమయంలో ప్రభుత్వభూమి, కోర్టుకేసులు, చెరువులు, కుంటల పరిధిలో ఉన్న భూముల అంశాలను ప్రభుత్వ నిబంధనల మేరకు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పక్కాగా పరిశీలించాలని అధికారులకు ఆదే శించారు. ఎటువంటి తప్పిదాలకు తావు లేకుండా మార్గదర్శకాలు పాటిస్తూ సమగ్ర సమన్వయంతో సంబంధిత శాఖ అధికారులు విచారణ నిర్వ హించి దర ఖాస్తులను పరిష్కరించాలన్నారు. చేపట్టిన పనులను ప్రతి రోజూ పర్యవేక్షించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.మున్సిపల్ వార్డుల్లో ప్రతి రోజూ పారి శుధ్యపనులు చేప ట్టాలని సూచించారు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్త రోజూ సేకరించాలన్నారు. మున్సిపాలిటీల్లో ఇంటి పన్ను సేకరణ నత్తనడకన సాగుతుండడంతో అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పన్నుల వసూళ్లు వందశాతం పూర్తి చేయాలని ఆదే శించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఎస్ డీ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్లు ఇరి ఢేషన్ అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

కొత్త టీచర్లు బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

గద్వాల, అక్టోబర్ 16: జిల్లాలో కొత్తగా నియమితులైన ఉపాధ్యాయులు తమ విధులు బాధ్యాతాయుతంగా నిర్వర్తిస్తూ విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలని కలెక్టర్ సంతోష్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో డీఎస్సీ 2024లో కొత్తగా నియమితులైన స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలకు నియామక పత్రాలు కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులు జిల్లాలో అక్షరాస్యత శాతం పెంచడానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, జెడ్పీసీఈవో కాంతమ్మ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ధరూరు, అక్టోబర్ 16 : చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం చోటు చేసుకున్నది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన చికెన్ సెంటర్ దౌల తు వారంరో జుల కిందట పెబ్బేరు సమీపంలో కొల్లా పుల్ రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం దౌల తు మహబు బ్‌నగర్‌లోని ఎస్‌పీఎస్ దవాఖానలో చికిత్స అందిస్తుండగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు ముగ్గురు కూతుర్లు, ఇద్దరు కుమారులున్నారు.

మహిళ పై దాడి : కేసు నమోదు

కేటీదొడ్డి, అక్టోబర్ 16 : పాత గొడవలు మనస్సులో పెట్టుకొని ఓ మహిళపై వ్యక్తి దాడి చేసిన ఘటన మండలంలోని చింతలకుంట గ్రామంలో చోటు చేసుకున్నది. ఎస్సై శ్రీనివాసులు కథనం ప్రకారం మండలంలోని చింతలకుంట గ్రామానికి చెందిన కుర్వమల్లమ్మ అదే గ్రామానికి చెందిన మీసాల వీరన్నకు పొలానికి సంబంధించిన పాత గొడవలు ఉన్నాయి. అది మనసులో పెట్టుకున్న వీరన్న మంగళవారం రాత్రి గ్రామంలో ఆర్ఎంపీ డాక్టర్ వద్దకు ఒంటరిగా వెళ్తున్న మల్లమ్మపై దాడి చేశాడని దీంతో ఆమెకు స్వల్ప గాయాలు అయ్యాయన్నారు. మల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పేకాట శిబిరంపై దాడులు

- 12మంది అరెస్ట్, ఒకరు పరారీ

గద్వాల రూరల్, అక్టోబర్ 16 : జిల్లా కేంద్రం సమీపంలోని పేకాట స్థావరంపై దాడి చేయగా నగదు, బైకులు, నిందితులు పట్టుబడినట్లు గద్వాల రూరల్ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు సంయుక్తంగా పేకాట స్థావరంపై దాడులు చేశారు. జమ్మిచేడు గ్రామం, జములమ్మ ఆలయం పరిసరాలలో ఉన్న ఎస్‌పీఆర్ లాడ్జిలో పేకాట శిబిరం నిర్వహిస్తున్న ట్లు పోలీసులకు సమాచారం రావడంతో బుధవారం సాయంత్రం దాడి చేసి 12మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఒకరు పరా రీలో ఉన్నట్లు తెలిపారు. వీరినుంచి రూ. 2,00,790 నగదు, ఆరు బైక్‌లు, 13మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసు కొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

తాసీల్దార్ ఎదుట పదిమంది బైండోవర్

ఉండ వెల్లి, అక్టోబర్ 16 : మండలంలోని పుల్లూరుకు చెందిన పదిమంది వ్యవసాయ భూమిపై నిత్యం వివాదాలు సృష్టిం చడొం లా అండ్ ఆర్డర్‌కు ఇబ్బంది కలి గిస్తుండడంతో 10మందిని అదుపులోకి తీసు కొని తాసీల్దార్ హరికృష్ణ ఎదుట బుధవారం బైండోవర్ చేసినట్లు ఎస్సై మహేశ్ పేర్కొన్నారు. ఎస్సై కథనం వివరాల ప్రకారం పుల్లూరు గ్రామానికి చెందిన కిష్టన్న లింగమ్మ దంపతులకు ఐదుగురు సంతానం. వీరికి స్వగ్రామంలో ఇండ్ల స్థలం సర్వే నెంబర్ 118/రూ లో వ్యవసాయ భూమి విషయంలో కొంత కాలంగా వివాదం కొనసాగుతున్నది. గ్రామంలో గొడవలు సృష్టించుకొని ప్రజలకు లా అండ్ ఆర్డర్‌కు ఇబ్బంది కలిగిస్తు పోలీస్‌స్టేషన్‌లో ఒక్కరిపై ఒకరు ఫిర్యాదులు ఇస్తున్న నవీన్, నర్సిం హులు, గోపన్న, జయమ్మ, సుబ్బన్న, వసంతమ్మ, యాదగిరి (ఏఆర్ కానిస్టేబుల్), రాణెమ్మ, వెంకటన్న, రత్నమ్మను తాసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామని పేర్కొన్నారు. అదేవిధంగా పుల్లూరు టోల్ ఢేట్ వద్ద బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న కర్నూలుకు చెందిన నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

నేడు చేపల పంపిణీ

వనపర్తి టౌన్, అక్టోబర్ 16 : జిల్లా కేంద్రంలోని నల్ల చెరువులో గురువారం జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపపిల్లలు వదిలే కార్యక్రమం ఉంటుందని జిల్లా మత్స్యశాఖ అధికారి బుధవారం ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణా ళికా సంఘం ఉపాధ్య క్షుడు చిన్నా ఢ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఇతర శాఖల అధికారులు హాజరవుతారని అధికారులు తెలిపారు. మత్స్యకారులు సకాలంలో హాజరుకావాలని సూచించారు.

అసత్య ప్రచారం మానుకోవాలి

గోపాల్‌పేట బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అడ్డాకుల శంకరయ్య

గోపాల్ పేట, అక్టోబర్ 16 : కాంగ్రెస్‌లో భారీగా చేరికలంటూ ఆ పార్టీ నాయకులు అసత్య ప్రచారం చేసుకుంటూ ఆనందం పొందుతున్నారని బీఆర్ఎస్ తాడిపర్తి గ్రామ అధ్యక్షుడు అడ్డాకుల శంకరయ్య అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో నిర్వహించి మాట్లా డారు. ఇటీవల తాడిపర్తి గ్రామానికి చెందిన ఒకరిద్దరు బీఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యే మేఘా డ్డి సమ క్షంలో కాంగ్రెస్‌లో చేరితే భా రీగా పార్టీలో చేరికలంటూ అసత్య ప్రచారం చేస్తూ ఆనందపడుతున్న వారు గతంలో ఏపా ర్టీలో పనిచేశారో, ఎన్ని పార్టీలు మారారో, ఒక్కసారి గుర్తు తెచ్చుకోవాలన్నారు. స్వలాభం కోసం పార్టీలు మారుకుంటూ కండువాలు మార్చుకుంటూ, ఫొటోలు దిగడం మానుకొని, ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు జరిగే విధంగా చూడాలని హితవు పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్య క్షుడు బొల్లెద్దుల బాల్‌రాజు, మాజీ ఎంపీటీసీ నక్కకృష్ణయ్య యాదవ్, కోఆప్షన్ సభ్యులు ఎండీ మతీన్ నాయకులు కోటయ్య, నారాయణ, బాలయ్య, జ్యోతినందన్ తదితరులు పాల్గొన్నారు.

మెళకువలతో కూడిన విద్యను అందించాలి

- డీఈవో గోవిందరాజులు

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 16 : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు మెళకువలతో కూడిన విద్యనందించి వారి భవిష్యత్‌కు బాటలు వేయాలని డీఈవో గోవిందరాజులు అన్నారు. మండలకేంద్రంలోని ప్రాథమిక , ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్ పాఠశాలను బుధవారం డీఈవో పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈవో జయ శంకర్, హెచ్ఎంలు కాశిదాస్, మునావర్ సుల్తానా, ఫరీద్‌పాషా, సీఆర్‌పీ వెంకటేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో గోవిందరాజులు

సేవా పథకాలకు ఎంపిక

- ఎస్పీ శ్రీనివాసరావు

గద్వాల, అక్టోబర్16 : 2024 ఏడాదిగానూ రాష్ట్రప్ర భుత్వం పోలీస్‌శాఖ లోని వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ఉత్కృష్ట, అతి ఉత్కృష్ట సేవా పతకాలకు ఎంపిక చేసిందని ఎస్పీ శ్రీనివాస్‌రావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరుల మాట్లాడుతూ అతి ఉత్కృష్ట సేవా పతకాలకు ఎస్సైలు అరుణ, శైలజలు(సీసీఎస్) , సుంకన్‌బాబు(శాంతినగర్ పోలీస్ స్టేషన్) షేక్ నిజాముద్దీన్ (గద్వాల టౌన్ పీఎస్)లు ఎంపికయ్యారని తెలిపారు. ఉత్కృష్ట సేవా పతకాలకు రవిబాబు (సీఐ అలంపూర్), వెంకట్‌రెడ్డి, జమ్మన్న, ఖలీల్, టి.శ్రీనివాసులు (పో ఢీ సాయుధదళ కార్యాలయం) రేఖారెడ్డి (మానవపాడు పోలీస్‌స్టేషన్) చెన్న కేశవులు(శాంతినగర్‌పోలీస్ స్టేషన్) ఎంపిక అయ్యారని తెలిపారు. జిల్లా నుంచి సేవా పతకాలకు ఎంపికైన పోలీస్ అధికారులకు ఎస్పీ అభినందనలు తెలిపారు.

ఎంబీబీఎస్ విద్యార్థికి ఆర్థిక సాయం

అయిజ రూరల్, అక్టోబర్ 16 : మండలంలోని వెంక టాపురం గ్రామానికి చెందిన దేవదాసు బుజ్జమ్మ దంపతుల కూతురు సుస్మిత ఎంబీబీఎస్ సీటు సాధించింది. వారిది నిరుపేద కుటుంబం కావడంతో అఖిలపక్షం ఆధ్వర్యంలో బుధవారం ఆ విద్యార్థినికి రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. అంతకు ముందు విద్యార్థినితోపాటు ఆమె తల్లిదండ్రులను అఖిలపక్ష నాయకులు శాలువాకప్పి సన్మానించారు. కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు ఆంజనేయులు, ప్రభాకర్, హన్‌మత్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వైస్ ఛైర్మన్ తాహేర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంబీ బీఎస్ విద్యార్థినికి ఆర్థిక సాయం అంద జే సన్మానిస్తున్న అఖి లపక్ష నాయ కులు

బాధ్యతగా పనిచేసి పేరు తెచ్చుకోవాలి

గట్టు, అక్టోబర్ 16 : డీఎస్సీ-2024లో ఎంపికైన ఉపాధ్యా యులు బాధ్యతగా పనిచేసి పేరు తెచ్చుకోవాలని ఎంఈవో నల్లారెడ్డి సూచించారు. ఎంపికైన ఉపాధ్యా యులు ఎమ్మా ర్సీలో ఎంఈవోను బుధవారం కలిసారు. ఈ సందర్భంగా వారందరినీ విధుల్లో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని, పిల్లల భవిష్య త్తు తీర్చిదిద్దేది ఉపా ధ్యా యులేనని స్పష్టంచేశారు. అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని కోరారు. కార్యక్రమంలో సీఆర్‌పీలు, ఎంఆర్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

మండలానికి ఇద్దరు ఎస్‌జీటీల కేటాయింపు

పాన్‌గల్, అక్టోబర్ 16 : డీఎస్సీలో ఎంపికైన ఇద్దరు ఎస్‌జీటీ ఉపాధ్యాయులను మండలానికి కేటా యించినట్లు ఎంఈవో శ్రీనివాసులు తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన కౌన్సెలిం గ్‌లో దవాజీపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు ఎస్‌జీటీ ఉపాధ్యాయురాలు పరమేశ్వరీ, తెల్లరాళ్లపల్లి తండాకు నాగమ ణి రిపోర్టు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేష్, రాములు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ టార్చ్ రిలేను విజయవంతం చేయాలి

వనపర్తి టౌన్, అక్టోబర్ 16 : సీఎం కప్ టార్చ్ రిలేను విజయవంతం చేయాలని జిల్లాక్రీడల యువజన అధికారి సుధీర్‌కుమార్‌రెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 18వతేదీ మధ్యాహ్నం 3గంటలకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ర్యాలీ ప్రారంభమై కలెక్ట ఢేట్ వరకు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్, వ్యాయామ, విద్య ఉపాధ్యాయులు, క్రీడాకారులు , క్రీడా సంఘాలు, క్రీడా భిూనులు అధిక సం ఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. వివరాలకు 9885851813 నెంబర్‌ను సంప్రదించాలని చెప్పారు.

విదేశీ విద్యకు దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి టౌన్, అక్టోబర్ 16 : విదేశాలలో ఉన్నత అభ్యసించేందుకు అంబేద్కర్ ఒవ ర్సీస్ విద్యానిధి పథకం కింద ఆర్థిక సాయం పొందేందుకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారిణి నుషిత బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 29వ తేదీలోగా ఎస్సీ అభ్యర్థులు దర ఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అమెరికా, ఇంగ్లాండ్, కెన